# "గృహలక్ష్మి"

శ్రీ ఆచంట నారాయణశర్మగారు, బి. ఏ; బి. యిడి.

'శ్యామలా! శ్యామలా!'

'ఏమండీ! ఎందుకూ పిలిచారు?'

'నా పర్సులోని మూడు రూపాయలు తీశావా?'

'ఇదేమిటండోయ్! చాలా బాగుంది. నే నే మెరుగుదును. బాగా జ్ఞాపకము చేసుకోండి! మీరే యేం ఖర్చులుచేశారో!'

'మరిలేకపోతే యేమైపోతాయ్? నేను చేసిన ఖర్చు నాకు తెలియదా?'

'సరే లెండి! ఎప్పుడైనా మీతో చెప్ప కుండా మీ పర్సులో డబ్బుతీశానా? ఒక వేళ యే ఆవసరంవుండో తీసిచెప్పడము మరచిపోయినా, మీరు అడిగినప్పుడైనా చెప్పనా?' అని శ్యామల పని తొందరమీద వంటయింట్లోకి వెళ్లింది.

సుదర్శనరావు వాకిట్లో పడకకుర్చీలో పడుకొని దీర్ఘముగా ఆలోచిస్తున్నాడు. 'ఏమైపోయా యీ మూడు రూపాయలు? ఇంట్లో పనిచేసే మనిషేమైనా తీసివుం టుందా? పాప మది సుమా రేణ్ణర్థాన్నించి పనిచేస్తూంది. నమ్మకంగానేవుంది గాని యెప్పుడూ యిలాంటి చిల్లరమల్లర దొంగ తనాలు చేసియెరుగదే!'

తాను బజారులో ఆనాడు చేసిన ఖర్చు లన్నీ జ్ఞాపకము చేసికొన్నాడు సుదర్శన రావు. లెఖ్ఖంతా సరిగానేవుంది. ఈ మూడు రూపాయలూ యేమైపోయాయో మాత్రము తేలలేదు.

## ౨

శ్యామల కాపురానికివచ్చి రెండేండ్లకన్న యెక్కువైయుండదు. కాపురానికి వచ్చిన యే నాలైదు నెలలు అత్తగారిచాటున కాపురముచేసిందో గాని, అప్పటినుండి స్వంతకాపురమే. శ్యామల కాపురానికి వచ్చేటప్పటికి సుదర్శనరావు బి.ఏ. ప్యాసయి తాలూకాకచేరీలో గుమాస్తాగా పనిచేస్తున్నాడు.

సుదర్శనరావు తల్లీదండ్రీ బాగున్నారు. కోడలు క్రొత్తగా కాపురానికి వచ్చిన తరువాత కాపురము కొస్త కుదుటబడ్డదాక మాత్ర ముంది మహాలక్ష్మమ్మ.

సుదర్శనరావు, శ్యామల అన్యోన్యం గానే వుంటూండేవాళ్లు. కాని యెంత అన్యోన్యంగా వుంటూండేవాళ్లకైనా చిన్న ప్పుడు కొంచెం చిన్నచిన్న కలతలు రాక మానవు. అందులోను కాస్త పెద్దవాళ్ల మధ్య మసలేవాళ్లైతే అంతగా చెప్పవద్దు. ఈకలతలు చివరకు పరస్పరం ప్రేమ అభి వృద్ధి చేసేవిగానే వుంటాయి. కాని

తాత్కాలికముగా కొంచెము మనస్సులను పాడుచేస్తాయి.

శ్యామల సుదర్శనరావు పోట్లాడుకొని, రవ్వారట్టూపడి, యిరుగూపొరుగువారిచే తీర్పులు దిద్దించుకున్నది యెప్పుడూలేదు గాని, వాళ్లకు మాత్రము ఎప్పుడైనా చిన్న చిన్న కలతలు కలిగేవి. వాటంతటవే మరల సర్దుకుపోతూండేవి.

౪

'ఏమండీ! యీవాళ అల్లావున్నారు?'

..................

'ఏమండీ! మాట్లాడరా!'

'ఏం! ఏలావున్నాను?'

'ఏమో కొంచెం కోపంగా వున్నట్లున్నారు.'

'కోపం కాదా మరి! అయినకాడికి డబ్బు తగులపెడుతూంటేను?'

'డబ్బు ఏం తగులబెట్టానండీ?'

'మొన్న నా పర్సులో మూడు రూపాయలు తీసి తగలెయ్యలేదా?'

'నేను తియ్యలేదని చెప్పలేదండీ! నే చెపితే మీకు నమ్మకములేదా?'

'నీవు తీసినట్లు స్పష్టంగా ఋజువు కనిపిస్తూంటే నీవు తియ్యలేదంటే యెవరు నమ్ముతారు?'

'పోనీ, మీరు నమ్మకపోతే సరే! నేనే తీశాను! తీసి, మిఠాయి కొనుక్కొన్నాను. సరా!'

'మిఠాయి కొనుక్కోకపోతే, యింకోటి నీయిష్టమువచ్చింది, మిఠాయివంటిదే కొనుక్కొన్నావు?'

'ఏంకొనుక్కొన్నాను పోనీచెప్పండి?'

' 'గృహలక్ష్మి'కి చందాపంపేవు?'

'పోనీ ఆలాగేఅనుకోండి! మీాయిష్టము వచ్చినవన్నీ మీారుచేయటంలే! మీారంతా కలసి యింగ్లీషు పత్రికలు 'హిందూ' ఆ 'గిందూ' తెప్పించుకోటములే! ఆల్లాగే, నేనూ తెప్పించాననుకోండి. దానికింత కోప మెందుకు?'

'సంపాదించేవాడు ఒక్కడూ, ఖర్చుపెట్టడాని కంతముందీఐతే యేలాగు? నీవు సంపాదించు; ఖర్చుచెయ్యి; నేను వద్దంటానా?'

'వంటపొయ్యిలో పాతేసి సంపాదించు, సంపాదించంటే ఏలాగు సంపాదిస్తారు? ఆడవాళ్లనుకూడ మగవాళ్లకు మల్లే స్వేచ్ఛగ వదలివేయండి; వాళ్లు సంపాదిస్తారు. లేకుంటే మీారుద్యోగం చేసినందులకు మీాకేలా జీతముఇస్తున్నారో, మే మింటిపని చేసినందులకు మాకున్నూ ఖర్చులకు తగినంత డబ్బేదైనా ముట్టజెప్పండి?'

'మేము జీతముసంపాదించి బాముకొనేదేమిటి? మీాఅందరితోబాటు ఇంతఅన్నము, బట్టేకదా! అది మీాకున్నూ యిస్తూ నేవున్నాము.'

'ఏమో, యెవరిసంపాదన వారికుంటే మెరుగు. మీారు సంపాదిస్తూన్నామనేకదా

యింత నిగ్గుతీసి అడుగుతున్నారు! మూడు రూపాయలు తియ్యందే తీసానని లేనిపోని అగావులు వేయడం?'

'అయితే, శ్యామలా! నిజముగ నీవు తియ్యనే లేదంటావా?'

'నిజముగ నేను తీయనే లేదు.'

'అయితే యీపత్రిక, నీకువారు దయ దలచిపంపేరా, పాపం చదువుకుంటావని?'

'ఏదీ?'

'పోనీ, నేనబద్ధమాడేనా? చూడు, ఈపై పేరు చదువు. కే. శ్యామలాంబ, c/o కే. సుదర్శన రావుగారు, బి. ఏ., తాలూకా ఆఫీసు—'

'నిజమేనండి! కాని నేను శ్రమపడి మీజేబులోని రూపాయలు తస్కరించి, 'గృహలక్ష్మి' తెప్పించినందుకైనా పై కాగితమైనా విప్పిచూడలేదే?'

'నీవంతకష్టపడి తెప్పించుకొన్నందులకు, చేతితో నీవే విప్పిచూడు. ఆగు! ఎవరో పిలుస్తున్నటులుంది. వస్తాను.'

'ఏమండే! 'గృహలక్ష్మి' చూడనైనా చూచారుకాదు. అంతకోప మెందుకండి దానిమీద?'

'ఏదీ! చూడలేదని, నీకంత కోప మెందుకు? ఆలాగే చూస్తాను.'

'స్త్రీలు—వారి కర్తవ్యము—కె. శ్యామలాంబగారు. ఓహో అదా సంగతి! శ్యామలాంబగారు వ్యాసము వ్రాశారు కాబోలు! అందుకే వారివ్యాసమువేసిన 'గృహలక్ష్మి' సంచికను పంపేరు!'

'ఇప్పుడైనా తెలిసినదా, నా నిర్దోషిత్వము?'

'శ్యామలా! నిజముగ నీవు నిర్దోషివే! నా మూడురూపాయలు కూడ దొరకినవి.'

'ఎల్లా దొరకినవండి?'

'ఆరోజున, మాకచేరీలో గుమాస్తా వున్నాడే రామారావు—అతడడిగితే బదులిచ్చి మరచిపోయినాను. ఇపుడెవరోపిలిస్తే వెళ్లేనే. అది అతడేపిలుస్తే. ఆ మూడు రూపాయలు తెచ్చియిచ్చాడు. అతనికిచ్చిన సంగతి అసలే మరచిపోయినాను.'

'చూచారా! ఆడదంటేనే లోకువ! అందులో చేసుకొన్నపెళ్లామంటే మరీని. ఉత్తపుణ్యానికే లేనిపోని అగావు నామీద వేశారా?'

'శ్యామలా! ఏమీఅనుకోకు! మూడు రూపాయలు కనపడలేకపోవడం, సమయానికి 'గృహలక్ష్మి' రావడం, దానిచందా మూడు రూపాయలైవుండడం, యివన్నీ నన్నాలా వూహింపజేశాయి. నిజముగ, లేనియేడుపే కాని, నీవు నా అర్ధాంగివై, నా పర్సులో రూపాయలు తీసికోతగవా? 'గృహలక్ష్మి' తెప్పించుకోతగవా? కాని, నీవు వ్యాసకర్త్రిణివికూడా అయ్యావు. ఏలా అయ్యావు?'

'బి. ఏ. ప్యాసయిన మీబోటి కవులకు గర్లేవు?' భార్యనైననేను, వ్యాసకర్త్రిణి నవడము ఏమి ఆశ్చర్యం?'

'నీ వేళాకోళంమాటల కేమిగాని, చెపుదూ.'

'మీరు క్లబ్బునుండి అప్పుడపుడు 'గృహలక్ష్మి' తెస్తాంటే చదువుతుండే దాన్నా! అందులో వ్యాసాలు అన్నీ చాలామట్టుకు స్త్రీలేవ్రాస్తూంట! అదిచూస్తే నాకుకూడ యేదైన వ్రాయాలని బుద్ధిపుట్టి వ్రాసి పంపేను.'

'నీవుగట్టిగా, యేపుస్తకమైనా చదువలేవే! ఈవ్యాసమింత బాగా యేలా వ్రాయగల్గేవు?'

'అదీ 'గృహలక్ష్మి' ప్రసాదమే! తరచు దానిలోని వ్యాసాలు చదవడంచేత నాకున్నూ ఆలా వ్రాసేశక్తి కలిగింది కాబోలు.'

'శ్యామలా! నీకీలాటి సమర్థత కలిగించిన 'గృహలక్ష్మి'కి, మనమెంతో కృతజ్ఞులము. నిన్నేగాక, యింకా యెంతమంది స్త్రీలను కవయిత్రులుగాను, వ్యాసకర్త్రిణులుగాను తయారుచేస్తాందో యీ 'గృహలక్ష్మి.' నిజముగ గృహలక్ష్మిలేకుండ మన యిల్లుండ తగదు. నేడే ప్రతిమాసము పంపునట్టు ఆర్డరిస్తాను.'

---

# మృత్యువిజయము

శ్రీమతి బి. ఆర్. ఘట్టమరాజుగారు

గణగణమని నామరణపు వార్తాధ్వని
నీచెవిజేరిన నిముషాన్క
నేచనిపోయిన వార్తారావము
దేశానికి చెవిబడగానే
నాకై దుఃఖాన్క కృశియింపకుమోయీ!

ఈగీతానికి జెవియొగ్గియు, రచయిత
తానెవరో ననుకొనుమోయీ
నాకై పరితాపమునందిన నీహృదయము
నాకిక చోటివ్వకపోవోయ్.

కాదు
నాయీగీతమువిని, ధూళిగమారిన
నన్నెపుడును దలపకు
నీప్రేమామృతము నాజీవనధారలతోనే
ఆగని—

ఏల?
నీఆవేదనగని లోకాలోకము మన లిరువుర నెప్పుడు పరిహాసమెసేయును.